క్లుప్తంగా

దుండగులపై చర్యలు తీసుకోవాలి



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పాత మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో సీఐ నాగార్జునకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్, భూపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హరిదాసు తదితరులు దుర్ఘటనను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు ప్రసాద్, గంప శీను, శ్రీధర్, కృష్ణయ్య, రవి తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాం

కొల్లాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో పోటీచేస్తామని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృథ్వీరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ సి.కల్యాణ్, కోశాధికారి బి.దాసు, నియోజకవర్గ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో బీఎస్పీ నాయకులు సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో నాయకులు శంకర్, విధాత, మధు, నాగరాజు ఉన్నారు.

చానల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తి రూరల్: డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అవమానించే విధంగా వార్తలు ప్రసారం చేసిన ఓ చానల్ నిర్వాహులపై చర్యలు తీసుకోవాలని స్వేరోస్ రాష్ట్ర నాయకుడు గిద్ద విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తిలో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్పీకి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. దళితనేత అంటూ ప్రచారాలు చేయడం తగదన్నారు. నాయకులు కృష్ణ, నగేష్, శివశంకర్, సంపత్‌కుమార్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పెంట్లవెల్లి: ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రామన్‌గౌడ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండొద్దన్నారు. ఇనుప స్తంభాలను తాకొద్దని, చెట్లకిందకు వెళ్లొద్దని, విద్యుత్ మోటర్‌ల దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిదంగా నది పరివాహక ప్రాంతాలలో ఉండే జటప్రోల్, మల్లేశ్వరం, మంచాలకట్ట గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మిత్ర ఫౌండేషన్ చేయూత

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మహేశ్వరి వివాహం కోసం తల్లిదండ్రులు ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆదివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు రసూల్ ఖాన్, వెంకటేష్, శ్రీనేష్, శ్రీకాంత్‌నేత, రవూఫ్, శ్రీకాంత్ గౌడ్, నాదిరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

లింక్‌రోడ్లపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

తాడూరు: లింక్‌రోడ్లపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ విజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ విజయ్ మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనాని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాములు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

తాడూరు: మండల కేంద్రం నుంచి యాదిరెడ్డి ఇంద్రకల్ వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్రభుత్వ కార్యాలయాల సముదాయం దగ్గర రోడ్డు పక్కన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. 6 నెలల కిందట వైఫై ఓఎఫ్‌సీ కేబుల్ ఏర్పాటు కోసం తవ్విన గుంత పూడ్చలేదని దీంతో ప్రమాదాలబారిన పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల వాహన దారులు విజ్ఞప్తి చేశారు.

శిథిలావస్థలో పాఠశాల భవనాలు

- వర్షాలకు పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు



జీల్గుపల్లి పాఠశాల దుస్థితి



కూలేందుకు సిద్ధంగా ఉన్న కోమటికుంట పాఠశాల తరగతి గదులు

లింగాల: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పాలకులు, అధికారులు హామీలు నీటిమీదరాతలాగే మిగిలాయి. మండలంలో పలు పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలావస్థలకు చేరుకున్నా పట్టించుకున్నా నాథుడే కరువయ్యారు. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తున్నారు. వర్షాకాలంలో ఎప్పుడు కూలుతుందోనని భయాందోనకు గురవుతున్నారు. మండలంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల భవనాలు మరింత దారుణంగా ఉన్నాయి.

మండలంలో ఇలా..

మండలంలో రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 06 ప్రాథమికోన్నత పాఠశాలలు, 18 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఉన్నత పాఠశాలల భవనాలు కొంచెం మెరుగ్గా ఉన్నా ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని కోమటికుంట, శాయిన్‌పేట, దారారం ప్రాథమికోన్నత పాఠశాలల గదుల పైకప్పుల పెచ్చులు ఉండడం, గోడలు పగుళ్ల రావడంతో వర్షాలకు గదులలో విద్యార్థులు కూర్చోవాలంటే వెనుకంజ వేస్తున్నారు. జీల్గుపల్లి, మాడాపూర్, పద్మన్నపల్లి, రాంపూర్, బాకారం, మగ్గాంపూర్ తదితర పాఠశాలలో కొన్నింటిలో తరగతి గదులు కూలడం, గోడలకు పగుళ్ల రావడంతో విద్యార్థులను వరండాలలో, ఆరుబయట కూర్చొబెట్టి తరగతులను నిర్వహిస్తున్నారు. పద్మన్నపల్లిలో పాఠశాల తరగతి గదులకు తాత్కాలిక మరమ్మతు చేయించి అందులోనే తరగతులను కొనసాగిస్తున్నారు. మరో క్క కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

అర్ధాంతరంగా పనులను నిలిపివేత

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన మన ఊరు–మన బడి పథకంలో మండలంలో 10 పాఠశాలలను ఎంపిక చేశారు. ఎంపికైన వాటిలో కొన్నింటిలో తరగతి గదుల నిర్మాణాలు చేపట్టి అర్ధాంతరంగా పనులను నిలిపివేశారు. ఆశించిన స్థాయిలో పనులు చేపట్టకపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పాలకులు పట్టించుకోవాలి



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల స్థానంలో కొత్తగా నిర్మించాలి. ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిధులు మంజూరు చేయించి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలి. పాలకులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలి.

– చంద్రశేఖర్, శాయిన్‌పేట

గదుల నిర్మాణం చేపట్టాలి



మండలంలోని పద్మన్నపల్లి ప్రాథమిక పాఠశాల తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదంలో ఉన్నాయి. గతంలో తరగతి గదుల నిర్మాణాలకు నిధులు మంజూరి అయిన నేటికి నిర్మాణాలు చేపట్టలేదు. తరగతి గదులకు తాత్కాలిక మరమ్మతు చేయించడంతో తరగతులను నిర్వహిస్తున్నారు.

– రాజునాయక్, పద్మన్నపల్లి

నివేదికలు పంపించాం



మండలంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలల గురించి ప్రభుత్వానికి నివేదికలు పంపంచాం. గతంలో మన ఊరు–మన బడి పథకంలో 10 పాఠశాలలను గుర్తించి పనులు చేపట్టాం. బిల్లులు అందక సకాలంలో పనులు పూర్తి కాలేదు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

– బషీర్ అహ్మద్, ఎంఈఓ, లింగాల

వైభవంగా బోనాల పండుగ



వెల్దండలో బీరప్ప బోనాల ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, నాయకులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంకాలమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంకాలమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయం నుంచి బోనాలను మహిళలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పోతురాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బోనాలతో మహిళలు బోనాలతో ఊరేగింపులో ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంతయ్య, బాల్‌నారి తదితరులు పూజలు చేశారు. కాశ్ల శ్రీను, వెంకటయ్య, సైదులు, కాశమ్మ, జంగమ్మ, సంతోష్, మల్లేష్, ప్రశాంత్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో ఆదివారం యాదవుల బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యాదవ మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొదట పోచమ్మ ఆలయం వద్ద పూజలు చేశారు.యాదవ సంఘం నాయకులు బాల్‌నారాయణ యాదవ్, కృష్ణయ్యయాదవ్, జంగయ్యయాదవ్, రాములు యాదవ్, పర్వతాలు యాదవ్, బుగ్గయ్యయాదవ్, బక్కయ్య యాదవ్ పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని మర్రిపల్లిలో పోచమ్మ బోనాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనం కుండలను అలంకరించి డప్పు చప్పుళ్లతో గ్రామంలో పురవీధుల గుండా మహిళలు పునకాలతో ఊరేగింపుగా ఆలయానికి



మర్రిపల్లిలో బోనాల ఊరేగింపులో మహిళలు

చేరుకున్నారు. గ్రామ దేవతల చుట్టూ ప్రదక్షణలు చేశారు. అమ్మవారికి బోనాలను, నైవేద్యం, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పటి కొండల్, పెద్దలు రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పాండు, రతన్, లాలు, యాదయ్య, రాజు, సత్తయ్య మహిళలు తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప బోనాల ఉత్సవాలను నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో అలరించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ ఎంపీటీలు చిందం కృష్ణయ్య, లలిత తంబాలు, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నాయకులు యాదగిరి, కృష్ణ, రామకృష్ణ, వెంకటయ్య, జంగయ్య, మల్లయ్య, శ్రీశైలం, బీరప్ప, కుమార్, ఆనంద్, రాజు, శేఖర్, ఎంఎస్‌గౌడు, వెంకటయ్య, శ్రీను, సైదులు, అనిల్ తదితరులు ఉన్నారు.

అధ్వానంగా రహదారులు



తెలకపల్లిలో గుంతలమయంగా మారిన ప్రధాన కూడలి

తిమ్మాజిపేట: ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు ఛిద్రం అయ్యాయి. గ్రామాలకు వెళ్లే రహదారులు బురదమయంగా మారాయి. రోడ్లు గుంతలమయంగా మారడంతో వర్షం నీరు నిలిచింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వెంకాయపల్లి –రాంరెడ్డిపల్లి గ్రామాల మధ్య రోడ్లపైనే మోకాల్లోతు నీరు నిల్వడంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గుంతలమయంగా ప్రధాన చౌరస్తా

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. గుంతలలో వర్షం నీరు నిల్వడంతో లింగాల వెళ్లే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. సంతబజార్‌కు



వెంకాయపల్లి -రాంరెడ్డిపల్లి మధ్య గుంతలమయంగా మారిన రోడ్డు

వెళ్లేందుకు వాహన దారులు, ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రధాన కూడలీలో గుంతలు పూడ్చివేసి ప్రమాదాలబారి నుంచి కాపాడాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

వంగూరు: కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాపూర్‌లో అర్హులకు రేషన్‌కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు నియంతలా వ్యవహరించారని గుర్తుచేశారు. ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు అల్వాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, హరీష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు తగ్గిన భక్తులు



పెద్దకొత్తపల్లి: నాయినోనిపల్లి మైసమ్మ జాతరకు ఆదివారం భక్తులు తక్కువ సంఖ్యలో హాజరై మైసమ్మ దేవతను దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వారం రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా భక్తులు తగ్గినట్లు ఎండోమెంట్ అధికారి రామేశ్వర్‌శర్మ పేర్కొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా.పగిడాల శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో సన్మానించారు. మత్స్యకార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మౌలాలి, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తాడూరు: రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలల గడువు పెంచడంపై ఆదివారం సింగిల్ విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాల పరిమితి, డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలం మరో 6 నెలలు పొడిగించడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతుల తెలిపారు. కార్యక్రమంలో విండో సీఈఓ శివ, సిబ్బంది, నాయకుల మల్లయ్య, చంద్రయ్య, నరేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

బెల్లం పానకం పారబోత

అచ్చంపేట రూరల్: అచ్చంపేట ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ నల్లబెల్లం పానకం, పటికను ఆదివారం ఎక్సైజ్ సిబ్బంది డిండి వాగులో పారబోశారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిల్వ ఉన్న నల్లబెల్లం, పటికను ఓ మినీ లారీలలో తీసుకెళ్లారు. వివిధ కేసుల్లో చాలా రోజులుగా నల్లబెల్లం, పటిక నిల్వ ఉండటాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారి ఆదేశాల మేరకు పారబోసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ, ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

కల్వకుర్తి రూరల్: నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి ఐక్యత ఫౌండేషన్ కృసి చేస్తోందని చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడిగడ్డ తండాలో మొబైల్ హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ సేవలు అందిస్తుందన్నారు. మొదటి రోజు 400 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాములు, మల్లేష్ నాయక్, పురుషోత్తం, కిషన్ తదితరులతోపాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

తెలకపల్లి: యురియా లేదని అసత్య ప్రచారం నమ్మొద్దని సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి కోరారు. సింగిల్ విండో గోదాం రైతులకు సరిపడా యూరియా ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందొద్దనిన పేర్కొన్నారు. రైతులకు వారానికి ఒకసారి రెండు బస్తాలు ఇస్తున్నామని తెలిపారు.

జిల్లా కార్యదర్శిగా ఆంజనేయులు నియామకం

అచ్చంపేట: బీజేపీ జిల్లా కార్యదర్శిగా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లికి చెందిన వరికుప్పల ఆంజనేయులును నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మహనీయుడు సంత్ సేవాలాల్



అచ్చంపేట రూరల్: సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప మహనీయుడని పలువురు గిరిజన సంఘం నాయకులు అన్నారు. ఆదివారం అచ్చంపేటలో సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన సేవా సంఘం, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

అచ్చంపేట రూరల్: మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



నాగర్‌కర్నూల్‌లో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను కొనసాగుగున్నాయి. ఆలయంలో శనివారం రాత్రి స్వామివారికి అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు, గణపతి పూజ, శ్రీకృష్ణ పుట్టుక, జలక్రీడలు నిర్వహించారు. ఆదివారం ఉదయం కృష్ణుడి ప్రతిమను ఊరేగించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టారు. మండలంలోని జూపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యువకులు ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామశర్మ, ఈఓ ఆంజనేయులు, మేనేజర్ నిరంజన్, అర్చకులు దేర మురళీధర్ శర్మ, లక్ష్మణ శర్మ, వేణు శర్మ, అనంతరామ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా రాధాకృష్ణుల కల్యాణోత్సవం

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీకృష్ణమందిరంలో రాధాకృష్ణుల కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని ప్రధాన వీధులగుండా రాధాకృష్ణుల విగ్రహాలను ఊరేగించారు. మహిళల కోలాట ప్రదర్శనలు, భక్తుల భజనకీర్తనల మధ్య ఊరేగింపు కొనసాగింది. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఘనంగా ఉట్లోత్సవం

కల్వకుర్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామాలలో కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం ఉట్లు కొట్టారు. ఆయా గ్రామాలలోని ఆలయాల వద్ద వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను తిలకించారు. మండలంలోని పంజుగుల, తురకలపల్లి, రఘుపతి పేట తదితర గ్రామాల్లో ఉత్సాహంగా కొనసాగాయి.

మన్ననూర్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని మన్ననూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో ఉట్లు కొట్టారు. అంతకుముందు పవిత్ర కలశాలతో నింపిన ఉట్టిని గ్రామ పుర వీధుల గుండా ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శివాజీ గెలువయ్య, యాదవ కమిటీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, బాలపీర్, పుల్లయ్య, బాలింగయ్య, గ్రామస్తులు వెంకటరమణ, రహీం, సత్యనారాయణ, సైదులు, కృష్ణయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని మార్కెండేయ దేవాలయం వద్ద చిన్నారులు, యువకులు, చిన్నారులు ఉట్లు కొట్టారు. గోపిక, కృష్ణా వేషధారణలో అలంకరించారు. మార్కం వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో..

కందనూలు: జిల్లా కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులు శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమను టీచర్స్ కాలనీ నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి కోలాటాలతో, నృత్యాలతో ఊరేగించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట ఉట్లోత్సవం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు వేణుగోపాలస్వామి ప్రతిమలు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పూజారి విజయరాఘవచారి, భక్తులు మల్లయ్యగౌడ్, జంగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజ్‌కుమార్, చెన్నకిష్టయ్య, తిరుపతయ్య, రాములు, రవి, బాలస్వామి, పాల్గొన్నారు.

దోమలపెంట: బ్రహ్మగిరి గ్రామంలో ఉన్న రామాలయంలో యాదవులు ఉట్లు కొట్టారు. ఉట్లోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంగయ్య, ఎడ్ల వెంకటయ్య, శేఖర్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

లింగాల: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని కోదండరామాలయం ఎదుట ఉట్లు కొట్టారు. చిన్నారులు కృష్ణుడి వేషధారణలలో అలరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూజారి భాస్కర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మన్ననూరులో..



కొల్లాపూర్‌లో..



తెలకపల్లిలో..



కల్వకుర్తి మండలం పంజుగులలో..